నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం జూలై 22, 2024 www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన సుజిత్ యాదవ్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మహబూబ్‌నగర్ పట్టణంలోని 28వ వార్డు బండ్లగేరి కురిహిని శెట్టి కాలని కుమ్మరి వాడికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అడ్వకేట్ పార్వతి సుజిత్ యాదవ్ ఆదివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శాంతయ్య యాదవ్, రఘు,శ్రీను, రాకేష్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బండి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో 22 గేట్లు ఎత్తివేత




నవతెలంగాణ -ధరూర్

జోగులంబ గద్వాల జిల్లాలోని గత వారం రోజుల నుంచి అల్పపీడనం కారణంగా ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న తరుణంలో జూరాల ప్రాజెక్టు జలకళలాడుతుంది. ఈ సందర్భంగా ఎగువ ప్రాంతం నుంచి ఆల్మట్టి నారాయణపూర్ డ్యాముల నుంచి భారీ ఎత్తున వరద నీరు రావడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు 83 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని పీజేపీ అధికారులు తెలిపారు. జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 1045 అడుగులు ఉండగా వాటర్ లెవెల్ 317.516 నీటి నిల్వ ఉండగా అదే తరుణంలో 9.657 టీఎంసీల వాటర్ ఉండాలి. ప్రస్తుతానికి జూరాలలో 22 గేట్ల ఎత్తడంతో జూరాల వాటర్ లెవెల్ 7.798 టీఎంసీల వాటర్ నిలవంచుకొని 22 గేట్ల ద్వారా వ 84204 వేలు కూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నాట్టు పీజేపీ అధికారులు తెలిపారు

పరవళ్ళు తొక్కుతున్న కృష్ణ

- కిందికి వదులుతున్న లక్షకు క్యూసెక్కుల నీరు
- వారం రోజుల్లో శ్రీశైలం గేట్లు తెరిచే అవకాశం
- శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను సిద్ధం చేస్తున్న అధికారులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మూడు రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులు జలకళను సంతరించు కొంటున్నాయి. కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపుర, ఉజ్జయిని ప్రాజెక్టులు నిండుకుండల్లా మారటంతో దిగువకు పరవళ్ల తొక్కు తున్నాయి. ఆదివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రాజెక్టు 22 గేట్లు తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. జూరాల జలాశయం నుంచి 22 గేట్ల ద్వారా 64974 క్యూసెక్కులు, జల విద్యుత్ ద్వారా 31167 క్యూసెక్కుల చొప్పున మొత్తం 100749 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో కృష్ణ శ్రీశైలం వైపు పరుగులు తీస్తోంది. జూరాల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుత 7.798 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. అలాగే పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లకు గాను ప్రస్తుత నీటిమట్టం 317.580 మీటర్లు ఉన్నాయి. బీమా లిఫ్ట్ ద్వారా 1300 క్యూసెక్కులు నెట్టెంపాడు ద్వారా 1500 క్యూసెక్కులు ఎడమ కాల్వ ద్వారా 870 కుడి కాల్వ ద్వారా 596 టీఎంసీల నీటిని వదులుతున్నారు. జూరాల జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అప్రమత్తమైన జూరాల ప్రాజెక్టు అధికారులు ఆదివారం ఉదయం 22 గేట్లు ఎత్తి దిగువకు 64,974 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేశారు. క్రమంగా వరద ప్రవాహం పెరగడంతో మధ్యాహ్నం మరిన్ని గేట్లు ఎత్తి లక్ష ఇరవై వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.కృష్ణ పరవళ్ల తొక్కుతూ శ్రీశైలం వైపు పరుగులు తీస్తోంది. కృష్ణానది గేట్లు ఎత్తివేయడంతో జాతీయ రహదారి బీచుపల్లి వద్ద కృష్ణానదీ ఘాట్ వద్ద వరద ప్రవాహం పెరుగుతోంది.అధికారులు నదీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా సోమశీల పాతాళ గంగ దగ్గర సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు.వారం రోజులు వరదలు ఇలాగే కొనసాగితే శ్రీశైలం సైతం నిండి అవకాశాలున్నాయి. ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ నిండితే ఖరీఫ్ తో పాటు రబీలో వరి సాగుకు అవకాశాలు ఉన్నాయి.గంట గంటకు నీటి సామర్థ్యం పెరగడంతో అధికారులు శ్రీశైలం గీతను తెరవడానికి సిద్ధం చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా రు. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కోయిల్ సాగర్ నెట్టెంపాడు భీమ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలతో పాటు చిన్న పెద్ద చెరువులు నిండే అవకాశాలు కనిపిస్తున్నాయి. నదీ సమీప ప్రాంతాలలో ఉండే మత్స్యకారులు చేపలు వేటకు వెళ్ళద్దని అధికారులు సూచిస్తున్నారు.



తగ్గని ముసురు

ఆకాశం మేఘావృతమై సూర్యుడు కనిపించక నాలుగు రోజులైంది. ఇంకా రెండు రోజులు తుఫాను ఉందని అధికారులు చెబుతున్నారు. ముసురు వర్షాల వల్ల సాగుకు ఆటంకం ఏర్పడింది. అంతర కలుపుతీత పనులు సాధక పంట చేలు ఏపుగా పెరగవు. అధిక వర్షాలతో చవట ఇసుక భూములు నీరు చిచ్చు లేసే అవకాశాలున్నాయి. కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు లాభం కన్నా నష్టాలే అధికంగా వస్తాయని రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ప్రాజెక్టుల వద్ద సందర్శకుల తాకిడి

జూరాల బీచుపల్లి సోమశిల పాతాళ గంగ దగ్గర నదిలో ప్రవాహం పెరుగుతున్న కొద్దీ సందర్శకులు తాగిన పెరుగుతుంది. పిల్లలు మహిళలు యువత నది ప్రాజెక్టుల వద్దకు చేరుకుంటున్నారు. యువత సెల్ఫీలతో సందడి చేస్తున్నారు. నదిలోకి దిగి కొంతమంది స్నానాలు చేయడం మనకు కనిపిస్తుంది. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పినా సందర్శకులు బే ఖాతార్ చేస్తున్నారు. వారం రోజులు వరదలు ఇలాగే కొనసాగితే శ్రీశైలం సైతం నిండి అవకాశాలున్నాయి.ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ నిండితే ఖరీఫ్ తో పాటు రబీలో వరి సాగుకు అవకాశాలు ఉన్నాయి.గంట గంటకు నీటి సామర్థ్యం పెరగడంతో అధికారులు శ్రీశైలం గీతను తెరవడానికి సిద్ధం చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారం రోజులు వరదలు ఇలాగే కొనసాగితే శ్రీశైలం సైతం నిండి అవకాశాలున్నాయి. ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ నిండితే ఖరీఫ్‌తో పాటు రబీలో వరి సాగుకు అవకాశాలున్నాయి.గంట గంటకు నీటి సామర్థ్యం పెరగడంతో అధికారులు శ్రీశైలం గీతను తెరవడానికి సిద్ధం చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నా రు.

వారం రోజులు వరదలు ఇలాగే కొనసాగితే శ్రీశైలం సైతం నిండి అవకాశాలున్నాయి.ముఖ్యంగా శ్రీశైలం రిజర్వాయర్ నిండితే ఖరీఫ్‌తో పాటు రబీలో వరి సాగుకు అవకాశాలు ఉన్నాయి.గంట గంటకు నీటి సామర్థ్యం పెరగడంతో అధికారులు శ్రీశైలం గీతను తెరవడానికి సిద్ధం చేస్తున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

సెల్ఫీలో మోజులో యువత

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో తెలంగాణలోని ప్రాజెక్టును చూడడానికి ఇతర రాష్ట్రాల నుండి తరలివస్తు ఉంటారు. ఇక్కడ పర్యవేక్షణ అధికారుల అడ్రస్ లేకపోవడంతో వచ్చిపోయే టూరిస్టులు సెల్ఫీల కోసం ఎగబడుతూ ఉంటారు. కానీ నీటిలో కొట్టుకుపోయిన తర్వాత ఎవరికి వారే యమునా తీరు అన్నట్లు చందంగా మారింది. కావున అధికారులు చొరవ తీసుకొని ఈ సెల్ఫీ మోజులో ఉన్నవారికి అవగాహన కల్పించే విధంగా అధికారులు ఎప్పటికీ ఎప్పుడు వరద కారణంగా అవగాహన కల్పిస్తూ ఉండాలని సెక్యూరిటీ సిబ్బంది పెంచాలని టూరిస్టులు కోరుతున్నారు.



జూరాలపై సందర్శకుల సందడి

- భారీగా ట్రాఫిక్ అంతరాయం

నవతెలంగాణ- ధరూరు

జోగులంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల పరిధిలో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర ఆదివారం నాడు సందర్శకులు తాకిడి పెరిగింది భారీ ఎత్తున వరద నీరు చేరడంతో జూరాల ప్రాజెక్టు దగ్గర ఇతర రాష్ట్రాల నుండి ప్రాజెక్టుకు సందర్శకుల తాకిడి ప్రజలకు ట్రాఫిక్ జామ్ అంతరాయాలు ఏర్పడినాయి ఈ సందర్భంగా పోలీసు అధికారులు తురుము తీసుకొని సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ జామ్ అంతరాయం లేకుండా సులభంగా ప్రయాణం కొనసాగే విధంగా పోలీసులు చొరవ తీసుకొని అక్కడక్కడ టూరిస్టులతో జూరాలలో జలకళ సంతరించుకుంది.

బాధితులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే



నవతెలంగాణ- హన్వాడ

బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి భరోసనిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని టంకర గ్రామంలో వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులను తహసీల్దార్ కిష్టయ్యతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాత ఇల్లు కూలిపోతున్నాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.సురక్షిత ప్రాంతాల్లో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇల్లు కూలిపోయిన బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వంట సరుకులు పాత్రలు దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్ ,మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ ,బుద్ధారం సుధాకర్ రెడ్డి, లైన్స్ నటరాజు పాల్గొన్నారు.

ఘనంగా ఖర్గే జన్మదిన వేడుక

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేశారు. ఆనంతరం అయన మీడియాతో మాట్లాడుతూ మల్లికార్జున్ ఖర్గే ప్రజలకు సేవలు చేస్తూ దేశంలోనే అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ కు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారని, ఆయన జీవితం మాకం దరికీ ఆదర్శమని అన్నారు. అలాంటిగొప్ప నాయకుడు మల్లికార్జున్ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి అనిత, సాయిబాబా,లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలీ, వయాజ్, అవేజ్, రాములు యాదవ్, నాగరాజు, గులాం జహీర్, పీర్ సాదిక్, అలీమ్,ముజీబ్ పాల్గొన్నారు.

26 నుంచి సీపీఐ ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు

నవతెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా సర్వో ముఖ అభివృద్ధి చెందాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశం ఏర్పాటే చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపార్టీ శ్రేణులు రాజకీయ సైద్ధాంతిక అవగాహన పెంచేందుకు ఈనెల 26 27 తేదీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులకు కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు వారు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని విష్ణు కన్వెన్షనల్ (రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్) లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలైన నాగర్ కర్నూల్ గద్వాల్ వనపర్తి నారాయణపేట్ మహబూబ్ నగర్ జిల్లాల పార్టీ సమితి సభ్యులు, అనుబంధ ప్రజా సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, మండల కార్యదర్శులు ఇతర ముఖ్య నాయకులకు రెండు రోజులపాటు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పాలమూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక ముసాయిదా తయారు చేస్తామన్నారు. కనుక ఉమ్మడి జిల్లాలోని సీపీఐ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, నాయకులు లక్ష్మీపతి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు... సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

- కంటి చూపుతో సమాజానికి వెలుగునిస్తూ
- సామాజిక సేవలో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి
- వెల్దండ. మండల కేంద్రంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అవ్వ బాగున్నావా.. తాత ఏమి చేస్తున్నారు. తమ్ముడు ఉద్యోగం కోసం ప్రయత్నం ఎంతవరకు వచ్చింది. చెల్లెమ్మ ఆరోగ్యం బాగుందా.. అన్న ఊరంతా కులాసాగేనా.. అంటూ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజలలో మమేకమై ఆపద్బాంధవడిగా అనాధ రక్షకుడిగా ప్రజలతో మమేకమై తనకు తోచిన సహాయం చేస్తూ కష్టాల్లో ఉన్న వారికి భరోసా ఇస్తున్నారు. కంటి చూపు కాలు నొప్పి బ్లడ్ క్యాన్సర్ ఇత్యాది రోగాలకు చికిత్స అందిస్తూ ముందుకు సాగుతున్నారు. రాజకీయాలకతీతంగా తాను చేస్తున్న సేవలను నియోజకవర్గ ప్రజలే కాక ఉమ్మడి జిల్లాలో ప్రశంసలు వస్తున్నాయి. శంకర నేత్రాలయ చెన్నై వారి సహకారంతో పేదలకు ఉచిత కంటి శుక్లాల నిర్ధారణ అనంతరం చికిత్స అద్దాల పంపిణీ వంటి కార్యక్రమాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఇక్కడ ప్రాథమికంగా కనులను పరిచే చేసి కంటి చూపు తగ్గిన వారికి అద్దాల పంపిణీ చేస్తున్నారు. ఎవరికైనా కంటి ఆపరేషన్ కావలసి వస్తే ఇక్కడే మొబైల్ వాహనంలో ఏర్పాటుచేసిన ల్యాబ్ లో ఆపరేషన్ నిర్వహిస్తారు. ఇక్కడ ఆపరేషన్ చేయలేని వారిని శంకర నేత్ర చికిత్సలయ చెన్నైకి లేక హైదరాబాద్ కు తరలిస్తున్నారు. చెన్నై ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణలో ఇప్పటికే 24 ఉచిత శిబిరాలను ఏర్పాటుచేసి చికిత్స అందించారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని ఏ న్నం ఫంక్షన్ హాల్ లో శంకర నేత్రాలయ వారు కంటి శుక్లాల పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈనెల 19 జరిగే ఈ ఉచిత శిబిరంలో 21 ఆదివారం పర్వతాలు ఈదమ్మ తండా శారద దేవి వీక్లీ సేఫ్లి మర్రికుంట తండా రమ్లి కల్వకుర్తికి చెందిన లలిత శ్రీను తదితరులకు కంటిని పరీక్ష చేసి అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అద్దాలను అందజేశారు.ఇప్పటికే 500 మందికి పైగా కంటి జబ్బులకు సంబంధించిన వివిధ పరీక్షలు నిర్వహించారు. సంక్లిష్టమైన సమస్యలు ఉన్న 100 మందిని హైదరాబాదు ఆసుపత్రికి పంపారు. 400 మందికి కంటి అద్దాలను అందజేశారు. మునుముందు ఎనిమిది సార్లు ఈ ప్రాంతంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని అందుకు శంకర నేత్రాలయ వారు అంగీకరించారని నాయన గుర్తు చేశారు. సుమారు 40 లక్షల ఖర్చుతో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలను ప్రతి ఒక్కరు చేయించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఉచిత సహాయాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి
సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

చెన్నై శంకర్ నేత్రాలయ వారు ఐక్యత ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న వైద్య సాయాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి.రాజకీయాలకతీతంగా కంటి శుక్లాల గుర్తింపు కార్యక్రమాన్ని మొదలుపెట్టాం.



అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ కార్యదర్శి సాగర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నల్లవెల్లి కురుమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు రుణమాఫీని తూతూ మంత్రంగా కాకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని అయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులను పరిగణలోకి తీసుకొని రైతు భరోసా రైతులందరికీ ఇవ్వాలని ఆయన బీజేపీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో వందలాది మందికి టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. ప్రభుత్వం సంచార వైద్యశాల ద్వారా వైద్యం అందించాలని ఆయన కోరారు.అనంతరం సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలని విద్యా ,వైద్యం వీటిపై అత్యంత శ్రద్ధతో ఫీజులు, రోగాల బారిన పడుతున్న ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.వర్షాలకు గుర్రై మరణించిన గొర్రెలు పశువులకు నష్టపరిహారం అందజేయాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన ఉదండాపూర్,వల్లూరులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి నిర్వాసిత గ్రామాలల్లో ప్రజలను ఆదుకోవాలని తెలిపారు.అదేవిధంగా ఉదాండాపూర్, కరివేనా ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బి.చంద్రకాంత్ ,కడియాల మోహన్ ,రాజ్ కుమార్, లక్ష్మయ్య ,దీప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం ఎమ్మెల్యే బిజీ బిజీ



నవతెలంగాణ మహబూబ్ నగర్

రోజంతా ముసురు వర్షం.... సెలవులలో అధికారులు... స్థానిక ప్రజా ప్రతినిధులను వెంట పెట్టుకొని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి వివిధ కార్యక్రమాలలో ఆదివారం బిజీ బిజీగా గడిపారు.

విలువలతో కూడిన విద్యను అందించండి ..

విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ విద్యా నగర్ కాలనీ (పోచమ్మ కాలనీ) లో నూతనంగా ప్రారంభమైన మై చోట స్కూల్ ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మీ మై చోట స్కూల్ కు వచ్చే చిన్నారులు సున్నితమైన వారని వారిని ఆత్మీయంగా చూసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ వనజ వెంకటయ్య, ఇమ్మడి పురుషోత్తం , మై చోట స్కూల్ నిర్వాహకులు రాకేష్ ,రామస్వామి, కిరణ్ , కాలనీ అధ్యక్షుడు శివకుమార్,కార్యదర్శి,శ్రీధర్ శ్రీమఖ్ నాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

బాబా వారి సంపూర్ణ ఆశీస్సులు మనందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో కొలువైన శ్రీ రాజరాజేశ్వరి మాత, శ్రీ షిరిడి సాయి బాబాఆలయాల్లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, మాజీ కౌన్సిలర్ గంజి ఆంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు రాఘవ రెడ్డి, భూషణ్ పాండే,గన్నోజు చంద్రశేఖర్, పోల్శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువత ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే

యువత ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు జిల్లా కేంద్రంలోని, మధురా నగర్ లో పీఎం వాణి యోజన వైఫై సెంటర్ ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ యువత స్వయంకృషితో పైకి రావాలని, ప్రభుత్వ ఉద్యోగాలే అని కాదు ప్రైవేటు రంగంలో కూడా ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

తోట మైసమ్మ సేవలో.. ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ పట్టణం లోని కురిహిణిశెట్టి కాలనీ లో కొలువైన శ్రీశ్రీశ్రీ తోట మైసమ్మ దేవి అమ్మవారికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు దేవస్థానం ఆలయ ముఖ ద్వారాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డిప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్పద్మ శాంతన్న యాదవ్, బుట్ట రామస్వామి, కినిగె శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ లో విద్యకు సువర్ణాధ్యాయం ..
ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ లో విద్యకు సువర్ణాధ్యాయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ గార్డెన్ లో పీఆర్టీయు ఆధ్వర్యంలో జరిగిన "ప్రభుత్వానికి కృతజ్ఞత సభ" మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, గద్వాల మాజీ జెడ్పీటీసీ సరిత కలసి ఆయన పాల్గొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకే ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు పూర్తి స్థాయిలో ఎవరి ప్రమేయం లేకుండా స్వేచ్ఛగా పనిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ను విధ్వంసం చేసి నోళ్ళ, తెలంగాణ ఆకాంక్షను దెబ్బతీసి నోళ్ళు ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చేరవేయడానికి ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.విమర్శలు చేస్తే ప్రతి విమర్శను సంతోషంగా స్వాగతిస్తామన్నారు.భవిష్యత్తు లో ఉపాధ్యాయులకు కూడా ఉత్తమ శిక్షణ ఇప్పించి దృశ్య శ్రావణ ద్వారా నాణ్యమైన విద్యను ప్రతి పాఠశాలలో అందించాలనే సంకల్పంతో మన ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఉపయోగించుకుని, విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేయాలని ఆయన సూచించారు. కనీవినీ ఎరుగని రీతిలో 24,600 ఉపాధ్యాయులకు పదోన్నతులు, 68 వేల మంది ఉపాధ్యాయులకు స్థానచలనం చేయడం జరిగిందని ఇది చరిత్ర అని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సరితమ్మ, పీఆర్టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్ష వర్ధన్ రెడ్డి, శ్యాంబాబు,రాజేందర్‌రెడ్డి, గట్ట వెంకట్‌రెడ్డి, దూకుడుశ్రీనివాస్, పాల్గొన్నారు.





ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు : కలెక్టర్



నవతెలంగాణ -మహబూబ్ నగర్

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజ యేందిర బోయి అధికారులను ఆదేశించారు. ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, మున్సి పల్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రెయిన్స్‌లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుంచి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్, చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలిం చాలని ఆయన తెలిపారు. పొంగుతున్న వాగులు, నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకువాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి, బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు అధికారులకు సమాచారమందిస్తే, అధికారులు సహయ పు:నరావాస చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ,మున్సిపల్, పంచాయితీరాజ్ ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగిన చర్యలు తీసుకుం టున్నారని ఆమె తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల, గ్రామ పంచాయతీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. , పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వలు ఉండకుండా, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యుత్, మున్సిపల్,ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.వర్షాలపై కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు వర్షాల నేపథ్యం లో సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి జయేందిర బోయి తెలిపారు. ఎదురైనా కంట్రోల్ రూం నంబర్ 08542241165లి కు ఫోన్ ద్వారా సమాచారంఅందిస్తే అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, ఆర్డీవోలు, ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : రాజాపూర్ మండలంలో మల్లేపల్లి గ్రామానికి చెందిన వడ్డే వెంకటయ్య అనారోగ్యంతో మరణించాడు. మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మోటే శ్రీశైలం,నారాయణ రెడ్డి, ఆవరాములు,డీలర్ చెన్నారెడ్డి, దండు రంగయ్య,ఆవ తిరుపతయ్య, వడ్డే బాలరాజ్, పోలేమోని గిరి, నాయకులు, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయ సామాగ్రికి రూ.50వేల అందజేత



బాలానగర్:బాలానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ని షాద్‌నగర్ బస్టాండ్ వెనకాల ఉన్న ఆంజనేయ స్వామి గుడికి కావలసిన అంప ్లిఫైయర్ మైక్ సెట్. లు రెండు పుంగలు. తదితర భజన సమాగ్రీ ని ఆదివారం విరాళం ఇచ్చారు.గురు పౌర్ణమి సమాధార్భంగా బాలానగర్ భజన కమిటీ సభ్యులకు హనుమాన్ దేవాలయం లో పుట్టల జంగయ్య యాదవ్ వారి కుమారుడు పుట్టల మహేష్ కుమార్ యాదవ్.భజన కమిటీ సభ్యులకు హనుమాన్ దేవాలయంలో. అందజేశారు. పుట్టల జంగయ్య వారి కుమారుడు మహేష్ యాదవ్ ని శాలువా, పూల మాలతో సత్కరించారు.

పాఠశాలల అభివృద్ధికి రైతు సంఘం విరాళం



నవతెలంగాణ -పెబ్బేరు

పాఠశాలల అభివృద్ధి కోసం రైతు సంఘం రూ.30 వేల విరాళం అందజేశారు. మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి కోసం ఆర్థిక సాయం అందజేయాలని గ్రామ పెద్దలను కొరగా రైతు సంఘం అధ్యక్షుడు బోయగోకరి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 20 వేలు ప్రాథమిక పాఠశాలకు రూ.10వేల విరాళం అంద జేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ విద్యా వాలంటీర్ల నియా మకం, పాఠశాల అభివృద్ధి కోసం రైతు సంఘం, గ్రామ పెద్దలు విరాళం అందజేయడం అభినంద`నీయమ న్నారు. సమావేశంలో రైతు సంఘం అధ్యక్షుడు బోయగోకారి, క్యాషియర్ స్వరాజ్యం బాబు రెడ్డి, మాజీ ఎంపీ టీసీ విక్రమ్‌గౌడ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ మణెం, భీముడు, శ్యాం, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక పరిశీలన



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ముస్లింల స్మశాన వాటికను ఆదివారం డీఎస్పీ వెంకటేశ్వర్లు పరిశీలించారు. స్మశానవాటికలోని సమాదులను ధ్వంసం చేశారని ముస్లిం మత పెద్దలు ఫిర్యాదు చేయడంతో ఆయన వాటిని పరిశీలించి మాట్లాడుతూ ఈ దుశ్చర్యకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసిద్ధి లేదన్నారు. విచారణ అనంతరం దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, పోలీస్ సిబ్బంది, మైనార్టీ నాయకులు అబ్దుల్ వహీద్, ఇమ్రాన్, సాహీద్, ముజాహిద్, షబ్బీర్, అహ్మద్ హుస్సేన్, నిరంజన్ , ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

- బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఖాళీలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులందరికీ ఉద్యోగులు కల్పించాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తకోట మండల కేంద్రంలోని నివేదిత హై స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయా ప్రభుత్వ శాఖలో ఉన్న ఖాళీలను మొదటిగా భర్తీ చేయాలని, కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రూ.2 లక్షలు వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలన్నారు. రైతులు రుణమాఫీ పొంద లేక పోతున్నారని రైతు రుణమాఫీ కంటి తుడుపుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన కోరారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన చెప్పారు. ప్రత్యేక తెలంగాణలో నీళ్లు, నిధులు నియామకాలు దక్కుతాయని ప్రజలు ఆకాంక్షిచారని, కానీ నీళ్ల ప్రజలకు చేరలేదని, నిధులతో అవినీతి అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఉద్యోగ నియామకాలు పూర్తి చేయలేదని ప్రజలు ఆశించిన దానికి భిన్నంగా జరగడంతో నిరుద్యోగం అధికమైందని ఆయన చెప్పారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడం సబబు కాదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, కార్యదర్శివర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, మేకల ఆంజనేయులు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సేవాభావంతో వైద్యం అందించాలి

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



వైద్యులను అభినందిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వైద్యులు సేవాభావంతో మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, కేపీహెచ్‌పీ కాలనీ రోడ్ నెంబర్1లో డాక్టర్ వాణి, డాక్టర్ రవికుమార్ ఏర్పాటు చేసిన స్కిన్ ఆస్పిటల్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక కాలంలో జంక్‌ఫుడ్‌తో ప్రజలు చాలా రకాల చర్మ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారికి ఉన్నత ప్రమాణాలు, నూతన టెక్నాలజీతో చికిత్స అందించే ఇలాంటి ఆస్పత్రిలు ఇంకా రావాలన్నారు. తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించాలని నిర్వాహకులకు సూచించారు.

హజ్ యాత్రికుడికి సన్మానం

శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జలీల్ తల్లిదండ్రులు ఖలీల్ దంపతులు హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల పవిత్ర క్షేత్రమైన హజ్ యాత్రకు వెళ్లడం పూర్వజన్మ సుకృతమన్నారు. వీరి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్, గౌడ నాయక్, సుదర్శన్ రెడ్డి, అంజి, అర్జున్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభకు వికలత్వం అడ్డుకాదు

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్

నవతెలంగాణ- ఆత్మకూరు

ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయ సమీపంలో సమ్మిలిత ఫౌండేషన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వం కలవారు సంకల్పంతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదన్నారు. సమ్మేలిత ఫౌండేషన్ అంధులకు కంప్యూటర్ శిక్షణ, యోగా, క్రీడల్లో శిక్షణ ఇస్తుందని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఫౌండేషన్‌కు ఆత్మకూరు పట్టణ ప్రముఖులు, వివిధ వర్గాల ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని వారు కోరారు. ఫౌండేషన్ కి మొదటగా నరేష్ కంప్యూటర్లు బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అశ్విని కుమార్, రామకృష్ణ, పట్టణవాసులు రవికాంత్, ఫౌండేషన్ నిర్వాహకులు గణేష్‌రెడ్డి, డైరెక్టర్ శివకుమార్, స్థానిక ప్రతినిధి గాండ్ల శివకుమార్, వాలంటీర్లు సత్యం, రేడియో వ్యక్త వెంకటేష్, అరుణ్ కుమార్, దివాకర్, నాగరాజు, సాగర్, ఖాదర్, రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ- ఆత్మకూరు

ఇదివరకు రైతు బీమా చేసుకొనివారు, జూన్ 28 వరకు పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతు బీమా చేసుకోవాలని, ఆత్మకూరు మండలవ్యవ సా య అధికారి వినయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. అలాగే గతంలో బీమా చేసుకు న్న రైతులు మార్పులు, చేర్పులు ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పు కోసం ఈ నెల 30 లోపు వ్యవసా య కార్యాలయంలో సంప్రదించి సవరించుకో వాలని, పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకుని రావాలని ఆయన పేర్కొన్నారు. రైతు బీమా కోసం రైతులు దర ఖాస్తు రైతు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డులతో 18 నుండి 59 సంవత్సరాల వయస్సున్న రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నూతన విద్య విధానం అమలకు కుట్ర

- విద్యాశాఖకు మంత్రిని నియమించాలి
- విద్యారంగ సమస్యలపై విద్యార్థి సంఘాలతో సీఎం చర్చించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్

నవతెలంగాణ- మదనాపురం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విద్య విధానాన్ని అమలు చేసే కుట్ర చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్ అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని నివేధిత హైస్కూల్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మొగిలి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాకమిషన్, విద్యావిధానం పై మేధావులతో చర్చల సందర్భంగా రాష్ట్రంలో ప్రాథమిక విద్యను అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించాలని, ప్లేస్కూల్‌గా అంగన్వాడీ కేంద్రాలను మార్చి కేజీ నుంచి మూడో తరగతి వరకు విద్యను అందించాలనే చర్చ జరిగిందని అలా జరిగితే ప్రభుత్వ విద్యా రంగానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సీఎం ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైమరీ విద్య విధానాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలను ఫౌండేషన్ విద్య పేరుతో ప్రైమరీ తరగతులను నిర్వహించాలనే నూతన విద్యా విధానం - 2020 ప్రతిపాదించిన ఆలోచలను తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ విధానాన్ని అమలు చేస్తే పేదప్రజలు ప్రధానంగా బలహీన వర్గాల విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలలో ఎన్రోల్ మెంట్ తగ్గుతుందని గుర్తు చేశారు. ఒకపక్క తల్లితండ్రులు కేజీ తరగతులను ప్రభుత్వ రంగంలో నిర్వహించాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం అలాంటి ప్రయత్నం చేయకుండా అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్‌గా మార్చి సరైన వసతులు లేకుండా ప్రైమరీ విద్యను నష్టం చేసే కుట్ర చేస్తోందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకోవాలి తప్పా వాటికి నష్టం చేయకూడదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైమరీ పాఠశాలల బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుతో పాటు, ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి, ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేయాలన్నారు. అసెంబ్లీలో ఎన్ఈపీకి వ్యతిరేకంగా తీర్మానం చేసి పోరాడాలన్నారు. వెంటనే విద్యారంగ అభివృద్ధి కోసం విద్యాశాఖ మంత్రిని నియమించి, విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై విద్యార్థి సంఘాలతో చర్చించాలన్నారు. వచ్చే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, భరత్, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెరుగైన చికిత్స అందించాలి

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ప్రసూతి ఆస్పత్రి ఆకస్మిక తనిఖీ



వికలాంగుడికి ట్రైసైకిల్ అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ- వనపర్తి

గర్భిణులు, చిన్నారులకు మెరుగైన చికిత్స అందించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. ఆదివారం ఆయన వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రి (ఎంసీహెచ్)ను ఆదివారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంద`ర్భంగా ఆస్పత్రిలో బాలింతలు, చిన్నారులు, గర్భిణులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, వైద్యులు పగిడాల శ్రీనివాస్, కౌన్సిలర్లు చంద్రకళ, ఎల్‌ఐసి కృష్ణ, సత్యమ్మ శరవంద, మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బొంబాయి మన్నెంకొండ, శశి, శివ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఫోన్ కాల్‌కు స్పందన

వనపర్తి పట్టణంలోని ఇందిరా కాలనీవాసులకు ఎర్రగట్టుకుంటా వల్ల తీవ్ర ఇబ్బందులు ఉన్నాయని ఓ మహిళ చేసిన ఫోన్ కాల్‌కు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి కాలనీవాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టా రు. ఆదివారం ఎమ్మెల్యే కుంట వద్ద జరుగుతున్న అత్యవసర పనులను ఆయన పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కుంటలోని నీరు జనావాసాల్లోకి రాకుండా ఉండేందుకు కాలువను ఏర్పాటు చేయించారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకాల మహేష్‌కు సూచించారు. ప్రస్తుతం కుంటలో నీళ్ల ఉన్నాయని వర్షాలు తగ్గిన తర్వాత అందుకు కావలసిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకల మహేశ్, వైస్‌చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, అసెంబ్లీ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, బొంబాయి మన్నెంకొండ, కాలనీవాసులు, కౌన్సిలర్లు.నాయకులు కార్యకర్తలు తదితరురలు పాల్గొన్నారు.



ఆస్పత్రి పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఆలయాల సందర్శన

పెబ్బేరు: గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం పెబ్బేరు మండల కేంద్రంలోని నిర్మలాచల రాజయోగ ఆశ్రమం సందర్శించి అక్కడి కాశీ విశ్వేశ్వర బాలబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందుకు స్పందించిన ఆయన రూ.5 లక్షల పనులను చేపట్టాలని మండల కాంగ్రెస్ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు సత్యనారాయణ, రంజిత్ కుమార్, సురేందర్ గౌడ్, రాములు యాదవ్, చీర్ల శేఖర్, మణిగిల్ల తిరుపతిరెడ్డి షకీల్, రవీందర్ నాయుడు, యుగంధర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వీరస్వామి నాయుడు, మోతే రాములు పార్టీ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత

పెబ్బేరు మున్సిపాలిటీలోని 8వ వార్డ్‌కు చెందిన వికలాంగుడు బాలయ్య కు డీఆర్‌డీఏస్ సంస్థ ద్వారా మంజూరైన ట్రై సైకిల్‌ను ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ట్రై సైకిల్ మంజూరికి కృషి చేసిన పెబ్బేరు పట్టణ మైనార్టీ అధ్యక్షుడు జాహంగీర్, బాలుని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, రవీందర్ నాయుడు, షకీల్, రాములు యాదవ్, సత్యనారాయణ, యుగేందర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డికుమార్, వినయ్, రాములు, వీరాస్వామి నాయుడు, శివ, ద్యారాపోగు వెంకటేష్, రామన్ గౌడ్, చంద్రయ్య, మోతె రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వనపర్తి రూరల్ : పాము కాటుకు గురై వనపర్తి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖిల్లాగణపురం మండలం సోలిపూర్ గ్రామానికి చెందిన జగత్‌రెడ్డిని ఆదివారం ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శించిమెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం విద్యుదా ఘాతంతో మృతి చెందిన పెద్దగూడెం గ్రామానికి చెందిన ఉందెకోటి మన్యం కుటుంబాన్ని జిల్లా ఆసుపత్రి మార్చ్యురీ వద్ద పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సురేష్ గుండెపోటుతో మృతి చెందగా కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పెద్దమందడి మండలం చీకరుచెట్టు తండా మాజీ సర్పంచ్ సక్రనాయక్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన వారి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. సోలిపురం గ్రామానికి చెందిన పురోహితుడు వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయాన్ని గ్రామ నాయకులు టి.రవీందర్ రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-పెబ్బేరు

వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలకు నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జనుంపల్లి, మునగమన్‌దిన్నే, పెంచికలపాడు, గుమ్మడం, యాపర్ల తదితర గ్రామాల్లో పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. వర్షాల వల్ల కృష్ణ నది పరివాహక గ్రామాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, కృష్ణానదిలో వరద పెరిగితే బ్యాక్ వాటర్ కింద గ్రామాల్లోకి నీరు వచ్చే అవకాశం ఉందని, వర్షాలు ఇలాగే పడితే అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండారి శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదివారం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జీటీ శ్యామ్, వనపర్తి జిల్లా ఉపాధ్యక్షుడు బాలముకుంద, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు జి.రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-అమరచింత

ఎన్ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి అమరచింత పట్టణానికి చెందిన చేనేత వ్యాపారవేత్త మహంకాల శ్రీనివాసులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశాడు. మదనాపురం మండలం బొగ్గులోని తండాకు చెందిన గౌరీ మహారాష్ట్రలో ఎన్ఐటీ లో సివిల్ ఇంజనీర్ సీటు వచ్చినా అందులో చేరేందుకు పేదరికం అడ్డు వచ్చింది. విషయం తెలుసుకున్న శ్రీనివాసులు ఆమె చదువుల నిమిత్తమై రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మహంకాల విష్ణు, తెలుగు తిరుమలేష్, ఒగ్గు రామలింగం, ముడావత్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో వార్త: అమరచింతలో విద్యార్థినికి ఆర్థిక సాయం చేస్తున్న మహంకాళి శ్రీనివాసులు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామంలో జులై ఒకటవ తేదీన ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ ఆత్మహత్యకు పాల్పడిన పెనుకుల గట్టన్న(35), మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. ఇట్టి వివరాలు గ్రామస్తులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంట్టిపల్లి గ్రామానికి చెందిన పెనుకుల గట్టన గ్రామంలో నీ తన ఇంటి దగ్గర ఈ నెల ఒకటో తేదీన పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడగా పడగా చుట్టుపక్కల వారు గమనించి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ఇక్కడ ప్రాథమిక చికిత్స చేసి, జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడ కొన్ని రోజులు చికిత్స చేశారు అనంతరం గత పది రోజులుగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శనివారం రాత్రి చెందినట్లు తెలిపారు. మృతుడి కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. మృతుడి భార్య జయమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై నరేందర్, ఏఎస్ఐ బీచుపల్లి తెలిపారు.

షిరిడీసాయి వ్రత మహోత్సవం



నవతెలంగాణ-పెబ్బేరు

పట్టణంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని షిరిడీ సాయి సేవాసమితి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం కాకడ అరతి, అభిషేకం, సామ హిక సాయి సత్య వ్రతం, మహా మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమాలో ఆలయ అర్చకులు నవీన్‌కుమారాచార్యులు, సాయి సేవా సమితి సభ్యులు దరూర్ శ్రీనివాసులు, హన్మంతురెడ్డి, ఎల్లయ్య, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్, కిషోర్, శేఖర్, రమేష్ సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన కొడి పీర్లు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని రాజా వీధి, కోట వీధిలోని మసీదులో ఇమామే మౌలాలి, ఇమామే జలాలి, ఇమామే ఖాసీం, ఇమామే హసన్ ఆలం కొడి పీర్లను ఆదివారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గౌస్ సాహెబ్ ఆధ్వర్యం లో స్థానికులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 25న చిన్న గంధం, 26వ తేదీన పీర్ల ఊరేగింపు, 27న పెద్ద గందోత్సవం ఉంటుందని అలాగే 28వ తేదీ రాత్రి పీర్ల ఊరేగింపు, 29న సాయంత్రం నిమజ్జనం సందర్భంగా మొహరం వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేడుకలు తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా మల్లికార్జునఖర్గే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మెఘారెడ్డి పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, చీర్ల శేఖర్, మహేశ్వర్ రెడ్డి , షకీల్, ఖాజా బాబా, పాషా తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన మట్టి మిద్దెలు



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న మున్సిపల్‌సిబ్బంది

నవతెలంగాణ -అమరచింత

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మున్సిపాలిటీలోని 8వ వార్డులో అచ్చుగట్ల రసూల్ బీకి చెందిన మట్టిమిద్దె, 4వ వార్డుకు చెందిన సునీతమ్మ పాత ఇల్లు ఆదివారం కూలి పోయాయి. అలాగే పట్టణంలోని పలు వార్డులలో ని మట్టి మిద్దెలు శిథిలావస్థలో ఉన్నాయని పురపాలక హెల్ప్‌లైన్ సిబ్బంది మునిస్వామి, చిన్న తెలిపారు. శిథిలావస్థలో ఇండ్లలో ఉన్న ఆయా కాలనీ వాసులకు పట్టణంలోని అంబేద్కర్ భవనం, ఉర్దూ మీడియం, ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో బాధితులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

నాగర్‌కర్నూల్

సోమవారం | జూలై 22, 2024 | www.navatelangana.com



ప్రకృతి అందాలకు నిలయం నల్లమల్ల : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట

పారే సెలయేళ్లు.. పక్షుల కిలకిల రాగాలు.. ఎత్తైన కొండల నుంచి కిందికి జారిపడే జలాలు.. కృష్ణ జింకల సవ్వడి.. పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణం ఎన్నో.. ఇలా ప్రకృతి అందాలయ్యకు నల్లమల్ల ప్రాంతం నిలయంగా మారిందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం శ్రీశైలానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణానది పరివాక ప్రాంతంలో పురాతనమైన అక్కమాదేవి గృహాలను ఆయన సందర్శించారు. ఈ గుహలకు గొప్ప చరిత్ర ఉందని 12వ శతాబ్దపు కాలంలో ఇక్కడ వెలిసిన శివలింగానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసేవారని గుర్తు చేశారు. ప్రకృతి అందాలను పర్యాటకంగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని, టూరిజం శాఖ, ఫారెస్ట్ శాఖ అధికారుల సమన్వయంతో చర్చించి అక్కమాదేవి గృహాలను సందర్శించేందుకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట అంతటి మల్లేష్, ఫారెస్ట్ అధికారులు, నాయకులు ఉన్నారు.

నేడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-కందనూలు/నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్.మల్లయ్య గౌడ్ సోమవారం ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహావిష్కరణకు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, స్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం ఎదురుగా గల సాయి గార్డెన్‌లో సభను ఏర్పాటు చేయన్నుట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గౌడ సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని.. రాహుల్ గాంధీ డిక్లరేషన్‌లో తెలియజేసినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని.. రైతన్నల రుణం తీర్చుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతన్న అని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వంగ సంతోష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రైతు రుణం తీర్చుకున్న రేవంత్ అన్న, రాహుల్ గాంధీ, మాట ఇస్తే తప్పని మనిషి ఎమ్మెల్యే అనిరుధ్ అన్న, రైతుల కల నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేయడం హర్షదాయకమన్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల రైతు సోదరుల తరఫున రుణమాఫీ విషయంలో సహకరించిన రైతు బాంధవుడు, రైతుల పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రైతుల యొక్క సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతన్నలు, ప్రజలు ఎల్లవేళలా తమ ఆదరాభిమానాలు చూపాలని కోరారు.

సాగునీటిని విడుదల చేయాలి : మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-వెల్దండ

కేఎల్ఐ కాల్వ ద్వారా సాగునీటిని వెంటనే విడుదల చేసి రైతులను ఆదువాలని మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక, ఇతర రాష్ట్రాలలో భారీగా వర్షాలు కురుస్తున్నందున కృష్ణానది, తుంగభద్ర, జూరాల ప్రాజెక్టుల నుండి ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వ ద్వారా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న రైతాంగానికి సాగునీరు సకాలంలో అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, చల్ల మధుసూదన్ రెడ్డి, జోగు రవికుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గురువులకు సన్మానం



నవ తెలంగాణ-కందనూలు

గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం కందనూలు కళాశాల సమితి వారు పౌరాణిక, జానపద కళారూపాలకు ప్రాణం పోస్తూ తమ విలువైన జీవితాన్ని అంకితం చేస్తున్న కళా గురువులకు స్థానిక నేషనల్ హై స్కూల్‌లో పౌరాణిక రంగ గురువు ఎస్.భాస్కర్ రావు మాస్టర్, జానపద కళారూపాలైన చిడతల భజన గురువు బద్దుల కృష్ణయ్య యాదవ్, కోలాట గురువు జి.శ్యామ్ సుందర్ యాదవ్, జానపద రంగం నుండి రమాదేవిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కందనూలు కళాశాల సమితి అధ్యక్ష, కార్యదర్శులు బినర్సింహారెడ్డి, జి.మురళీధర్ రావు, సలహాదారులు బాస వెంకటేశ్వర్లు, ఆర్.సత్యం, సమితి బాధ్యులు సురేష్ బాబు, బాబుమియా, రమేష్, సింహాచలం, సుగుణ చారి, విజయకాంత్, ఇద్రిష్, యాదగిరి, లక్ష్మి, సౌభాగ్య, యాదగిరాచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వెంకట్రావుపేట ఎల్లయ్య శనివారం మృతి చెందారు. మృతును కుటుంబాన్ని కుట్ర సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు , కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయం , నిత్య సరుకులు అందజేశారు. సేవా సమితి ఆధ్వర్యంలో రూ 10 వేలు , నిత్యావసర సరుకులు , కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ 8 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు నాగరాజు గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్, మల్లయ్య , రవి , బషీర్, వెంకటయ్య, వీరేందర్, బాలరాజు , దస్తగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

- నీటి పారుదల శాఖా అధికారులతో సమీక్ష
- ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించాలి



నవతెలంగాణ-కందనూలు

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా (నియోజకవర్గ పరిధి) ప్రాజెక్టుల మీద హైదరాబాద్ లోని నివాసంలో జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేఎల్ఐ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు సంబంధించి రిజర్వాయర్‌ల స్థితిగతులు, కాలువల మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. పెండింగ్ పనులు ఏవైతే ఉన్నాయో వాటిని సంబధిత గుత్తేదారులతో మాట్లాడి తొందరగా పూర్తి చేసి సాధ్యమైనంత ఎక్కువ ఆయాకట్టుకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత నీటిపారుదల శాఖా జిల్లా చీఫ్ ఇంజినీర్, ఎస్ఈ, ఈఈలు పాల్గొన్నారు.

బిల్లులు అందక పాడి రైతుల విలవిల

- 45 రోజులుగా పాల బిల్లు రావడం లేదు
- ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాడి రైతులు

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



ప్రభుత్వ రంగ సంస్థ విజయ డైరీ నిర్వాహకుల చేతగానితనం వల్ల పాడి రైతులకు సకాలంలో బిల్లులు అందడం లేదు. కల్వకుర్తి పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో గత 45 రోజులుగా పాల బిల్లులు రైతులకు అందకపోవడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాలశీతలీకరణ కేంద్రం పరిధిలో కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారకొండ, ఊరుకొండ తదితర మండలాల నుంచి ప్రతిరోజు దాదాపు 4వేల మంది పాడి రైతులు ఇక్కడ దాదాపు 35 వేల లీటర్ల పాలు పోస్తున్నారు. వారికి 15రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ గత రెండు నెలలుగా బిల్లుల చెల్లింపు ఆలస్యం కావడంతో పాడి రైతులు అప్పుల ఊబిలో కురుకుపోతున్నారు. 15రోజులకు ఒకసారి దాదాపు రూ.2కోట్ల 50 లక్షలు రైతులకు బిల్లుల రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. 45 రోజులుగా పాడి రైతులకు బిల్లులు చెల్లించకపోవడం వల్ల దాదాపు రూ.7కోట్ల 50లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని రైతులు వాపోయారు. పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న ఎంతో మంది రైతులు సంస్థ నిర్వాహకుల వ్యవహారం వల్ల అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. పశువులకు దాన కొనుగోలు, మేత పెట్టడానికి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.

గత కొంతకాలంగా ఇదే పరిస్థితి నెలకొన్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో లాభాల బాటలో ఉన్న విజయ డైరీ ఇప్పుడు నష్టాల బాటలో పయనిస్తున్నందున బిల్లులు సకాలంలో రావడంలేదని సంస్థ అధికారి ఒకరు తెలిపారు. మరి కొంతకాలం పరిస్థితి ఇలాగే ఉంటే విజయ డైరీ తీవ్రంగా నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విజయ డైరీ అధికారులు స్పందించి పాడి రైతులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి సంస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు.

వేముల శ్రీనివాస్‌పై చర్య తీసుకోవాలి

- కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ
- రైతుల బోర్లను గుంజుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి
- కేఎల్ఐ కాలువ స్థలాని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో ఆవులోని కుంట చెరువును కబ్జా చేసి పొలాలను, బోర్లను, కేఎల్ఐ కాల్వను స్థలాన్ని ఆక్రమించిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్‌ను చర్య తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఆదివారం కబ్జాకు గురైన భూములను ఆయన పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి ధైర్యం ఉండి పోరాటం చేయాలని చెప్పారు. ఆవులోని కుంట చెరువు కబ్జా సమస్యపై మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల శ్రీనివాస్ పేదల భూములు, బోర్లను, చెరువు కుంట కబ్జా చేయడం సరైనది కాదని, తక్షణమే కలెక్టర్, ఎస్పీలు వేముల శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంది వడ్డేమాన్ గ్రామం శికం భూమి సర్వేనెంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా ఆక్రమించుకొని సర్వే అధికారులతో కుమ్మక్కై రైతులు వేసుకున్న బోర్లు వచ్చే విధంగా సర్వే చేయించుకున్నాడన్నారు. దౌర్జన్యంగా బోర్లు గుంజుకొని, కేఎల్ఐ పక్కనంగా బాట వెళ్లకుండా ప్రభుత్వ ఆక్రమించి ఫినిషింగ్ చేయించి గేటు ఏర్పాటు చేయడం సరైనది కాదన్నారు. అలా పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము ఆక్రమణకు గురి చేస్తున్నాడని నెల రోజుల నుండి పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు గ్రామ దళితులు ఫిర్యాదు చేసిన పరిష్కారం చూపకపోవడం చాలా దారుణమన్నారు. గత ప్రభుత్వంలో కాకతీయ మిషన్ కింద ఊటకుంట నిర్మాణం చేపట్టిన(ఆవులోని కుంట) చెరువును వేముల శ్రీనివాస్ ధ్వంసం చేసి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే కేవీపీఎస్ తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఎస్సీల రైతుల భూములు పేదరికం ఆసరా చేసుకొని వాళ్ళ భూములు గుంజుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేముల శ్రీనివాసులు తన రాజకీయ పలుకుబడి చూసుకొని రైతులను బెదిరిస్తున్నాడని అది సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, జిల్లా ఉపాధ్యక్షులు బక్క కృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శివరాం, జిల్లా ఉపాధ్యక్షులు పర్వతాలు, సీఐటీయూ కోశాధికారి అశోక్, గ్రామస్తులు కృష్ణ, వీరస్వామి, చిన్న కుర్మ శ్రీనివాస్, రత్నయ్య, సుబ్బయ్య, శేఖర్, రమేష్, రాములు, కుమార్, బంగారయ్య, శాంతయ్య, లక్ష్మయ్య, చంద్రయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

నవ తెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2006-07లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థు లు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో పూర్వ విద్యార్థులు సమావేశమై ఒక్కరికి ఒకరం పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూల మాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రమేష్, చెన్నయ్య, పద్మ, యాదయ్య, వెంకటయ్య, భాస్కర్ రావు, పూర్వ విద్యార్థులు ఆరీఫ్, బాబా, సద్దాం, అయ్యూబ్, రమేష్, దేవేందర్, రవి, మల్లేష్, బాలరాజు, అంబేద్కర్, శివ తదితరులు ఉన్నారు.

రైతు రుణమాఫీ కాని వారు వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించండి

- మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్

నవతెలంగాణ - తిమ్మాజిపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని అందరికీ రుణమాఫీ అవుతుందని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. రుణమాఫీలో భాగంగా ఇప్పటి వరకు మండలంలోని లక్ష రూపాయలు లోపు ఒక కుటుంబానికి ఉన్న రుణం 2,840 మంది రైతులకు వారి ఖాతాలో జమ చేయడం జరిగింది. అందులో భాగంగా చాలామంది రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ వారి ఖాతాలో నేరుగా జమ అయిందని తెలిపారు. కొంత మందికి ఇంకా లక్ష రూపాయల రుణం ఉండి కూడా రైతులకు రుణమాఫీ కాలేదు . రుణమాఫీ కానీ రైతులకు కొన్ని కారణాల వల్ల రుణమాఫీ కాలేదని ముఖ్యంగా కుటుంబంలో ఒకరికి గవర్నమెంట్ ఉద్యోగం ఉన్న ఆ కుటుంబానికి రుణమాఫీ కాలేదని. కొందరి ఆధార్ కార్డులో పేరు బ్యాంకులలో రైతుల యొక్క పేర్లు వేరు వేరుగా ఉన్నవారికి మరి కొందరికి రేషన్ కార్డు లేనివారికి ఇలా సాంకేతిక కారణాలు ఉన్న వారికి రైతు రుణమాఫీ కాలేదని తెలిపారు. రుణమాఫీ సహాయం కోసం రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే మీ ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్‌తో మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని, ఏఈఓలను సంప్రదించాలని తెలిపారు.

అనారోగ్యంతో చర్చి పాస్టర్ మృతి

నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని సింగయిపల్లి గ్రామానికి చెందిన బేతేలు గాస్పెల్ చర్చి పాస్టర్ యోబు(50) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. మండలంలోని ఆయా పాస్టర్లు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు నవనీతం, సామేలు, నతనేలు తదితరులున్నారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండల కేంద్రంలోని సాయి బాబా దేవస్థానంలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూజారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. అనంతరం అన్నదానం చేశారు.

'మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ మండల ప్రజలకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయని అందుకోసం రైతులు, కూలీలు, ప్రజలు చెట్ల కింద ఉండరాదని రైతులు పాడి పశువులను సురక్షిత ప్రాంతాలలో ఉంచాలని, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర, తెగిపోయిన తీగలకు దూరంగా ఉండాలని, మట్టి మిద్దెలలో ఉండరాదని, చిన్నపిల్లలను బయటకు పంపరాదని, అంటు వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-తిమ్మాజిపేట

అల్పపీడనం కారణంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని ఎస్సై నరేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబా టులో ఉంటామని ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని కోరారు. ప్రజలు వాగులు, కాలువలు, చెరు వుల వద్దకు వెళ్లొదని, చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండొద్దని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ముట్టుకోవద్దని, ఎవ్వరూ ఎట్టి పరిస్థితుల్లో చెరువులోకి చేపల వేటకు వెళ్లొదన్నారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి, నీరు నిల్వ ఉండి గుంతలు కనిపించవని, వాహనదారులు జాగ్రత్తగా నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

- జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కందనూలు



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల డిమాండ్లను పరిష్కరించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల వెంకటేశ్వర్లు, మొట్ట మల్లేష్ మాట్లాడుతూ గత 6,7 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించడం కొరకై గ్రాంటు విడుదలైన నేటికీ గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు అందకపోవడం బాధాకరమన్నారు. 23 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో జీవో నెంబర్ 51నీ సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి అందరినీ పర్మినెంట్ చేసే విధంగా కేటగిరీల వారీగా కారోబార్, బిల్ కలెక్టర్లను స్పెషల్ స్టేటస్ కల్పించి అర్హత కలిగిన వారికి పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 8నెలలవుతున్నా కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏమాత్రం కృషి చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులకు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని, గతంలో సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చేస్తున్న దగ్గరికి వచ్చి చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న ఛలో హైదరాబాద్ ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, పొదిల రామయ్య, గోపాస్ లక్ష్మణ్, వివిధ మండలాల నాయకులు స్వామి, బాలస్వామి, సుల్తాన్, వేమయ్య, రామకృష్ణ, బాలస్వామి, చంద్రయ్య, పరశురాములు, కృష్ణయ్య, సుబ్బయ్య, సిరాజ్, మల్లేష్, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండల కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని హనుమంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలంతో పాటు జటప్రోల్, సింగవరం, కొండూరు, యంగంపల్లి తండాలో ఇళ్ల స్థలాల సమస్య తీవ్రంగా ఉందని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల స్వీకరణకు రేషన్ కార్డు తప్పనిసరి కాబట్టి త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ చేయాలని, రైతు రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో అందరికీ చేరాలని అలా చేరని పక్షంలో రైతులందరిని సమీకరించి దశలవారీగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసి నేటికీ 2 నెలల సమయం పూర్తి కావస్తున్న వారికి డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వారికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం రీత్యా సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చెయ్యాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బండారి శ్రీనివాసులు, తిమ్మస్వామి, రాజు, గోవిందమ్మ, వెంకటస్వామి, సురేష్, పరమేష్ పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణ పనులపై విచారించాలి..

మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆదివారం సీపీఐ(ఎం) నాయకులు పరిశీలించారు. నాసిరకమైన ఇసుక, మొర్రంతో నిర్మాణ పనులను చేపడుతున్నారని సీపీఎం(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ అన్నారు. కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా నాణ్యతలేని నిర్మాణం చేపడుతున్నారన్నారు. రాత్రి వేళల్లో కూడా నిర్మాణ పనులను తమ ఇష్టానుసారంగా కొనసాగిస్తున్నారని, రాత్రి వేళల్లో పనులను నిలిపివేసి పగటి సమయంలో అధికారుల పర్యవేక్షణలో మాత్రమే పనులను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో హనుమంతు, బి.శ్రీనివాసులు, తిమ్మస్వామి ఉన్నారు

ఊరూరా రుణమాఫీ సంబరాలు

- సీఎం, ఎమ్మెల్యేకు పాలాభిషేకం

నవతెలంగాణ-ఉప్పునుంతల



వరంగల్ డిక్లరేషన్ వేదికగా ఇచ్చిన హామీని రైతులకు ఏకధాటిగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆనాడు వైయస్.రాజశేఖర్ రెడ్డి, ఈనాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రైతుల రుణమాఫీ చేసి రైతుల పక్షాన నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వాడవాడలా బైకు ర్యాలీ కొనసాగించి రైతులు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రానికి తూర్పు గ్రామాలలో ఆదివారం రాయిచెడు, పిరాట్వానిపల్లి, అయ్యవారిపల్లి, ఈరాట్వానిపల్లి గ్రామాలలో ఘనంగా రైతు రుణమాఫీ సంబరాలు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పాల్గొని ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షుల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు



ఊరుకొండ : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటనిలబెట్టుకున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ విడతల వారీగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసినందుకుగాను కృతజ్ఞతగా ఆదివారం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీరెడ్డి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పి గోపాల్, పులిమామిడి శ్రీశైలం, రమేష్ గౌడ్, గిరి, పి.రాఘవేందర్, ఏ.లక్ష్మయ్య పి.లక్ష్మయ్య రామ్ రెడ్డి, యాదయ్య గౌడ్, అనిల్, భరత్, ప్రవీణ్, ప్రభు, నర్సంపల్లి రైతులు, నాయకులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ - నారాయణపేట

ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని సోమవారం నిర్వహించనున్న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులుజీ.వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన కాంగ్రెస్ మేనిఫెస్టో ల హామీ మేరకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగు కలెక్టర్ ధర్నాలో భాగంగా నారాయణపేట కలెక్టరేట్ దగ్గర జరిగే ధర్నాకు జిల్లాలో ఉన్న అన్ని పీహెచ్‌సీల నుంచి ఆశా కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్య, వైద్యానికి బడ్జెట్ కేటాయించాలి

- తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ కొమ్ముల ప్రవీణ్ రాజ్



నవతెలంగాణ - గట్టు

విద్య, వైద్యానికి బడ్జెట్ కేటాయించాలని తీన్మార్ మల్లన్న టీం జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ కొ మ్ముల ప్రవీణ్ రాజ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం అసెంబ్లీలో ఉప ముఖ్య మంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శ్వేత పత్రాన్ని విడుదల చేస్తూ.. పేదరికం, అసమానతలను తగ్గించడానికి శక్తివంతమైన సాధనాలలో విద్య ఒకటి అని అన్నారని పేర్కొన్నారు. విద్య కోసం ప్రభుత్వాలు తగినస్థాయిలో నిధులను కేటాయించాలని స్పష్టం చేస్తూ గత ప్రభుత్వం విద్యకు సరిపడా నిధులు కేటాయిం చలేదని, అన్ని రాష్ట్రాల జాతీయ సగటు 14.7 శాతం కాగా తెలంగాణ కేవలం 7.6 శాతంతో.. జాతీయ సగటులో సగం మాత్రమే నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశాలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు.. విద్యకు సగం బడ్జెట్ కేటాయిం చాలన్నారు. తెలంగాణ విద్య సంక్షోభంలో ఉందని పలు నివేదికలు సూచిస్తున్నాయని అన్నారు. జూన్‌లో తెరిచిన ప్రభుత్వ బడులు, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు మౌలిక వసతుల సమస్యలతో కొట్టు మిట్టాడు తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 30,306 పాఠశాలల్లో చదువుతున్న 28,95,456 మంది విద్యార్థులు, 2020 సంక్షేమ హాస్టళ్లలో ఉండి పాఠశా లలకు వెళుతున్న 3 లక్షల 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు, , అలాగే35 వేల అంగన్వాడీ సెంటర్లలో ఉన్న మూడు నుంచి ఆరు సంవత్స రాల్లోపున్న 3లక్షల మంది విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసు కోవాలన్నారు. ఈ విద్యా సంస్థలన్నీ విద్య శాఖ, శిశు సంక్షేమ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్నాయని, సర్కారు బడుల్లో మౌలిక వసతుల కొరత విద్యా శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న 26 వేల స్కూల్స్ లో మౌలిక వసతులను తీర్చాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలు, కేంద్రీయ విద్యాల యాల నమూనాలో మౌలిక సదుపాయాలు, కంప్యూటర్లు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, సబ్జెక్ట్ వారీ టీచర్స్, కంప్యూటర్ టీచర్, పీఈటీ, లైబ్రేరియన్, మ్యూజిక్, డ్రాయింగ్టీచర్లను నియమించాల న్నారు. విద్యా ప్రమాణాల్లో మన రాష్ట్రం కేంద్ర నివేదిక ప్రకారం.. 35 వ స్థానంలో ఉందన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు పిల్లల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను నియమించాలాన్నారు. కేజీబీవీలకు నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో ఉన్న 475 కేజీబీవీలలో దాదాపు లక్షా పదిహేను వేల మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వీటిలో పనిచేసే చాలా మంది భోదన, భోదనేతర సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని, మౌలిక వసతులను, బాలికలకు నివాసయోగ్యమైన అన్ని సౌకర్యాలను కలిగించడానికి నిధులు కేటాయించాలన్నారు. అన్నిశాఖలలో ఉన్న 850 గురుకులాలలో దాదాపు 3లక్షల47వేల మంది విద్యార్థులు చదువుకుం టున్నారన్నారు.అలాగే 1,523సంక్షేమ హాస్టళ్లలో మూడు లక్షల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారన్నారు. 850 గురుకులాలు 415 అద్దె భవనాలలో నడుస్తున్నాయని, ఒక్క బీసీ గురుకుల భవనాలకే రూ.7వేల కోట్లు అవసరం అని ఇంజినీర్లు ఒక అంచనా వేశారని తెలిపారు.యుద్ధప్రాతిపదికన ఈ భవ నాలను మౌలిక వసతులను కల్పించ డానికి నిధులను కేటాయించాలని, వైద్యానికి కూడా బడ్జెట్లో సగం బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రజల ఆర్థిక, సామాజిక అభ్యున్న తిని ప్రోత్సహించాలాన్నారు. ఈ కార్యక్రమంలో నీల నరసింహులు, తిరుమలేష్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ మనదే.. కార్యకర్తలు అధైర్యపడొద్దు

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు



నవతెలంగాణ - గట్టు

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, భవిష్యత్ మనదేనని బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఆదివారం గట్టు మండ లంలోని బల్గేరా గ్రామంలో ఏర్పాటు చేసిన గట్టు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.త్వరలో గద్వాల్ నియోజకవర్గంలో జరిగే కేటీఆర్ సభను గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు ఏక్కడ ఏ ఆపద వచ్చినా, నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనం తరం బాసు హనుమంతు నాయుడిని వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు అంగడి బసవరాజ్ వెంకటేష్, ఎల్లందొడ్డి రాజు నా యుడు, తుమ్మలపల్లి మద్దిలేటి, బొయాల గూడెం నాగరాజు, తుమ్మలచెరువు గట్టన్న, రాయపురం వీరేష్,కంగారు తిమ్మప్ప,మల్లంపల్లి లక్ష్మన్న,మాచర్ల లోకేష్,సద్దల ఆంజనేయులు, గట్టు మండలం లోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

- డాక్టర్ డీ. మదన్మోహన్ రెడ్డి



నవతెలంగాణ - నారాయణపేట

గురుపౌర్ణమిని పురస్కరించుకొని స్నేహ మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో సాయిబాబా మందిర ఆవరణలో నిర్వహి ంచిన రక్తదాన శిబిరం విజయ వంతమైందని స్నేహ మిత్ర మండలి అధ్యక్షులు డాక్టర్ డీ. మదన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఏటా స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిర నిర్వాహకులను చిట్టెం రామ్మోహన్ రెడ్డి అభినందించారు. 21 యూనిట్ల రక్తాన్ని దాతల ద్వారా సేకరించి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలోస్నేహ మిత్ర మండలి కార్యదర్శులు టౌన్ బిల్డర్ వెంకట్రాములు, సైదప్ప, గుత్తి రమేష్ ,బసవరాజ్ ,వెంకటయ్య తరుణ్ రామ్ , వెంకట్రాములు, స్నేహ మిత్ర మండలి సభ్యులు , షిరిడీ సాయి హనుమాన్ మందిర కమిటీ సభ్యులు జొన్నల జయంత్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జొన్నల సుభాష్ ,పాలది సతిష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 24న జరుగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఐకేపీ వీవో ఏ ఉద్యోగుల సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, పీఏసీఎస్ ఎంప చైర్మన్ సుభాన్‌కి జోగులాంబ గద్వాల జిల్లా వీవో ఏల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యామ్ అంజి, జిల్లా ఉపాధ్యక్షులు తిమ్మప్ప, సహాయ కార్యదర్శులు, తిరుమలేష్, భీమేష్, శ్రీనివాసులు, లక్ష్మణ, జయన్న, తదితరులు పాల్గొన్నారు.

గురువును సన్మానించిన ఎంపీ



నవతెలంగాణ - నారాయణపేట

గురు పౌర్ణమి పురస్కరించుకొని పాలమూరు ఎంపీ.డీ.కే.అరుణ తనకు చిన్నతనంలో విద్యా బుద్ధులు నేర్పిన గురువు కురుమన్నను ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. గురువును సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు లోక జ్ఞానం, విద్యాబుద్ధులు నేర్పించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరేందుకు మార్గం చూపుతారని అన్నారు. అనంతరం ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యాభ్యాసం సమయంలో తన గురువులు కురుమన్నతో ఉన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఏ కష్టం వచ్చినా తీర్చేందుకు ఎల్లవేళలా నేను ముందుంటానని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి, పీ.శ్రీనివాసులు, రఘువీర్ యాదవ్, సత్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో దరఖాస్తు చేసుకున్న..

ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్ డిమాండ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు కల్పించాలని.. రాష్ట్ర సహాయ కార్యదర్శి డీ. కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం వసతి గృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ... బీసీ వసతి గృహాలకు ఆన్‌లైన్లో ప్రవే శాలు ప్రారంభించిన తర్వాత విద్యార్థులు, తల్లి దండ్రులకు అవగాహన లేకపోవడంతో సకాలంలో మీసేవ కేంద్రాలలో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వక పోవడం వల్ల దరఖాస్తు చేయడం ఆలస్య మైంద న్నారు. ప్రస్తుతం జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రవేశాలు కల్పించ లేమని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో చింతలపేటలో ఉన్న బీసీ బాలుర వసతి గృహ ప్రవేశాల కోసం ఇంకా 160 మంది విద్యార్థులు బాలికల వసతి గృహానికి 150 మందికి పైగా విద్యార్థులు ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అడ్మిషన్లు లేక వసతిగృహాల చుట్టూనే తిరుగుతున్నారని అన్నారు. ప్రవేశాలు కల్పించలేమని జిల్లా సంక్షేమ అధికారులు చెబుతున్నారని, దీంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. బీసీ బాలుర వసతి గృహంలో ప్రవేశాలు ఇవ్వలేని వారికి ప్రత్యామ్నాయంగా చింతలపేట లోనీ ఆనంద నిలయం, ఎస్సీ ఏ, గంజిపేట లో ఉన్న ఎస్సీ బీ వసతి గృహాలలో ప్రవేశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా బీసీ బాలికల వసతి గృహాలలో ప్రవే శాలు లేని విద్యార్థినులకు గద్వాల పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహ ంలో, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడు స్తున్న బాలసదనం వసతి గృహంలో ప్రవేశాలు కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. వసతి గృహాలలో ప్రవే శాలు లభించక పోవడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థు లను వారి తల్లిదండ్రులు వ్యవసాయ పొలాలకు పంపడం లేదా వలసలకు తీసుకెళ్లడం జరుగుతాయని, దీంతో విద్యా ర్థులు చదువును మధ్యలోనే ఆపివేసే పరిస్థితి ఏర్పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బాలికల బాలుర కళాశాల వసతి గృహాలు సైతం పూర్తిగా శిథిలావస్థకు చేరా యని దరఖాస్తు చేసుకున్న ప్రవేశాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. బీసీ బాలుర, బాలికల కళాశాల వసతి గృహాలకు తక్షణమే నూతన భవనాలు నిర్మించి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు కల్పించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ప్రవేశాల విధానాన్ని రద్దుచేసి వారికి కూడా ఆఫ్ లైన్ లోనే దరఖాస్తులను స్వీకరించాలని ఆ దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు మరుగు దొడ్లు లేక బహి ర్భూ మికి బయటకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ బాలుర బాలికల కళాశాల వసతి గృహాలకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడి దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి ప్రవేశాలు పొందే విధంగా మిగతా వసతి గృహ సమస్యలు కూడా పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శివ కుమార్ చరణ్ , రవి తేజ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరపీ లేకుండా కురుస్తున్న ముసురు వర్షాలు

- ఇబ్బందుల్లో ప్రజలు
- కూలిపోయిన మట్టిమిద్దెలు
- ఇళ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు





నవ తెలంగాణ - ఊట్కూర్

అల్పపీడనం కారణంగా నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా మండలంలో కురుస్తున్న ముసురు వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. మట్టి ఇళ్లలో పేదలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురుస్తున్న వర్షంతో మట్టి ఇండ్లు చెత్తు పై కప్పు నుంచి వర్షపు నీరు కారుతోంది. మరోపక్క మట్టి గోడలు కూలిపోతున్నాయి. ఈ వర్షాలకు ఎప్పుడు ఇల్లు కూలుతుందోనని మట్టి ఇళ్లలో ఉంటున్న పేదలకు నిద్ర కరువైపోయింది. మట్టి ఇండ్లలో నివసిస్తున్న పేద ప్రజలు బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసా గిస్తున్న పరిస్థితి. మండల కేంద్రంలోని ఉట్కూర్ లోని మెయిన్ బజార్ కుంబర్ విధి 9 వార్డులో అలవుద్దీన్ మట్టిలు కురుస్తోంది. కుం బర్ శీను ఇల్లు వర్షానికి కూలిపోయింది. 13వ వార్డులోని పాతపేట వీధిలో పాత ఇల్లు కూలి పోయింది. పాతపేట వీధిలోని 10 .11 వార్డులలో కమ్మరి లక్ష్మీ , కమ్మరి మణెమ్మ కమ్మరి అనసూయమ్మ పాత ఇల్లు ఉండడంతో రాత్రి సమయంలో నిద్ర పోవాలన్న ఎప్పుడు కూలిపోతాయో నని భయాందోళనల మధ్య జీవనం కొనసాగించే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో చాలా మట్టి ఇండ్లు ఉన్నా యని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్పం దించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

వర్షంతో తీవ్ర ఇబ్బందులు ..

ఎడాతిరికి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అనేక ఇబ్బందులు పడుతూ బయటికి వెళ్లే పరిస్థితి దాపురించింది. దీంతో చిరు వ్యాపారం చేసి కుటుంబాలకు నెట్టుకొని వచ్చే వ్యాపారస్తులకు నష్టం తప్పటం లేదు.

చిత్తడి చిత్తడిగా రహదారులు ..

కురుస్తున్న వర్షాలతో మండలంలోని 23 గ్రామ పంచాయతీల లోని గ్రామాలలో చిత్తడి చిత్తడిగా మారడంతో నడవలేని పరిస్థితి ఏర్పడింది. మరోపక్క మురికి కాలువల నుంచి రోడ్లపైనీరు పారుతోందని ప్రజలు పేర్కొంటున్నారు.

ఇళ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..

కురుస్తున్న వర్షాలకు ఊట్కూర్ గ్రామంలో కురుస్తున్న మట్టి ఇళ్లను ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు చందాపురం రవి, మల్లేపల్లి ఆశోక్ సందర్శించారు. వారితో మాట్లాడి వివరాలను అడిగితెలిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు స్పందించి కురుస్తున్న వర్షపు నీరు(తుడుస్తున్న) వారి కుటుంబాలను గుర్తించి వెంటనే తాత్కాలికంగా వారికి కవర్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మక్తల్ నియోజవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి స్పందించి అర్హులైన వారికి ఇల్లు మంజూరయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి : ఏవో



నవ తెలంగాణ - ఊట్కూర్/ నర్వ

రైతుబీమా కోసం తేది ఈ నెల 28 నాటికి రిజిస్ట్రేషన్ అయిన వారి డేటా ధరణి పోర్టల్ నుంచి వ్యవసాయ శాఖకి అందింది. మీ వయస్సు 18-59 (14.08.1965 - 14.08.2006) సంవత్సరాల మధ్య ఉన్నట్లైతే ఆగస్టు 4వ తేది లోగా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని రైతు వేదికలో కలిసి రైతుబీమాకి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఈవో గణేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుకు కావాల్సిన పత్రాల వివరాలను ఆయన వివరించారు. రైతుబీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, .నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ , పట్టాదారు స్వయంగా మీ వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓని సంప్రదించి రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇది వరకు చేసుకున్న రైతు బీమాలో తప్పుల సవరణకు నామి చనిపోయిన లేదా ఇతర కార ణాల వలన వివరాలు మార్చుడానికి ఈ నెల 30వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



నవతెలంగాణ - ధరూర్

రాయచూరు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవి బోస్ రాజ్ గృహం నందు ఇటీవలే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలో చేరిన శుభ సందర్భంగా రాయచూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి బోస్ రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించి జరిగినది.ఈ కార్యక్రమంలో రాయచూరు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలే ఆధారం : ఎస్ఐ



నవతెలంగాణ - ధరూర్ /గట్టు

మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని ఎస్ఐ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆదివారం ఇందిరా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ తన సిబందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మొక్కల నాటడం వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప, కానిస్టేబుల్ఎం.శ్రీనివాస్, మహేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయల ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి ఏ సలీం

నవ తెలంగాణ - ఊట్కూర్

రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ డివిజన్ కార్యదర్శి ఏ. సలీం అన్నారు. కేంద్ర కమిటీ నాయకులు రాయల చంద్రశేఖర్ అకాల మృతికి పార్టీ నాయకులు పోర్ల నరసింహ అధ్యక్షతన "సంతాప సభ " నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు , కార్యకర్తలు రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలను ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఆయనను. స్మరిస్తూ సభ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి ఏ. సలీమ్ , ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జీ వెంకట్ రెడ్డి, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కే మల్లేష్ , లొట్టి గోవిందు మాట్లాడారు. రాయల చంద్రశేఖర్ ఈ నెల 17 న ఖమ్మం రైలు ప్రమాదంలో ఆ కాల మృతి చెందారని, 50 ఏళ్ల విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడి మరణం పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని నాయకులు పేర్కొన్నారు. భౌతికంగా చంద్రశేఖర్ మన మధ్య లేకపోయినా ఆయన చేసిన త్యాగాలు అమోఘం అని కొనియాడారు . నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతం రాజకీయాల కోసం వర్గ పోరాటాల నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ వై ఎల్ జిల్లా కమిటీ సభ్యులు బాలకిషన్ గౌడ్ , పిరికి రాము, మహేందర్ గౌడ్ , నాయకులు ద్ద తమప్ప, మాదారం తిమ్మప్ప, పిరికి హనుమన్న , కథలప్ప , ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు



నవ తెలంగాణ - నారాయణపేట

ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సత్య నారాయణ చౌరస్తాలో ఆదివారం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై, సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. వాహనదారులు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉండాలి..

వాహనాలు నడిపేవారు విధిగా లైసెన్స్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెనని అన్నారు. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదని, టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదని, ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను, కూలీలను ఎక్కించుకోరాదని, ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని అన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, పరిమిత వేగంలో వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సైబర్ నేరాల గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ సంతోష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పౌర్ణమి



నవ తెలంగాణ - నర్వ

హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమ లేదా వేద పూర్ణిమ అని, ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూలై 21 ఆదివారం గురు పూర్ణిమను గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ పర్వదినాన దానధర్మాలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది .ఇదిలా ఉండగా జ్యోతిష్యం ప్రకారం గురుపూర్ణిమ రోజు అరుదైన గ్రహాల కలయిక జరగనుంది . ఈ సమయంలో సూర్యుడు, బుధుడు, శుక్రుడు కర్కాటక రాశిలో ఉంటారని, మరోవైపు గురుడు, కుజుడు వృషభరాశిలో ఉంటారని, ఆషాఢ మాసం ముగింపు ఉత్సవం సందర్భంగా నర్వ మండలం లోని గ్రామాల్లో ఆషాఢ మాసం ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఇల్లు వాకిళ్లను శుభ్రం చేసుకొని తల ంటు స్నానాలు చేసి ఇంట్లో పూజలు చేసి గుగ్గిళ్లు శనగలు, పెబ్బర్లు, అనుములు, ఉలువలు తదితర వాటితో గుగ్గిళ్లు వేసి వీధుల్లోని పిల్లలను పిలిచి ఇంటి ముందు నిల్చోబెట్టి వారికి బొట్టు పెట్టి, నోట వేపాకు, చేతులలో గుగ్గిళ్లు పోసి తరుమడం ఆనవాయితీ. పిల్లలు గుగ్గిళ్లతో పరిగెత్తుకుంటూ పోయి బొడ్రాయి దగ్గర వేసి మొక్కుతారు. తర్వాత ఇంటికి వచ్చిన పిల్లలకు గుగ్గిళ్లను పంచుతారు. పిల్లలను వేపాకు తో కొట్టడంతో చెడు బాక్టీరియా వైరస్ వెళ్లి పోతుందని, ఇంట్లో, ఎద్దుల గాట్లల్లో పసుపు కలిపిన గుగ్గిళ్లు చల్లడంతో ఇంట్లో ఉన్న బాక్టీరియా చనిపోవడంతో పాటు బొడ్రాయి దగ్గర గుగ్గిళ్ల నైవేద్యం పిల్లలు వేసి రావడం వల్ల అంటూ రోగాల బారిన పడకుండా గ్రామ దేవత కాపాడుతుందని ప్రజల నమ్మకం.

మక్తల్ : గురుపౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం మక్తల్ పట్టణంలోని మల్లికార్జునస్వామి ఆలయంలో పూజారి గురు స్వామి తిప్పయ్య దంపతులు లయన్స్ క్లబ్ మక్తల్ చేపట్టిన సేవా కార్యక్రమాలు గుర్తించి లయన్స్ క్లబ్ సభ్యులను శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మక్తల్ అధ్యక్షుడు డీపీ చారి, జిల్లా సభ్యులు అంబాదాస్ రావు, సీనియర్ సభ్యులు బి.కొండయ్య, కర్ని స్వామి, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, కట్టా వెంకటేష్, సత్యాంజనేయులు, రాంచంద్రప్ప, మామిళ్ల పృథ్వీరాజ్ పాల్గొన్నారు.